పైకి కనిపించే సమస్యకు పరిష్కారం కూడా పైనే వుంటుందనుకోడం పొరపాటేమో. లేకపోతే, ఋణం సమస్య దారుణానికి దారి తీస్తుందా ?

"ఇది విన్నారా? పాపం నారాయణరావు కొడుకు కార్తీక చనిపోయాడట!"

"చనిపోవడం కాదట. ఎవరో చంపేశారట"

"చంపేశారా?"

"పాపం! ఈ వయస్సులో నారాయణరావుగార్కి ఇది పెద్దదెబ్బ— ఎలా తట్టుకుంటాడో!"

* * * *

"కార్తీ చూడూ! ఇకనైనా నువ్వు వ్యాపారం నీ చేతిలోకి తీసుకోకపోతే లాభంలేదు."

కార్తీక మాట్లాడలేదు.

"చూడు నాయనా? ఇలా అన్నానని నువ్వు మరోలా అంచనా వేసుకోవద్దు నన్ను. కూతురి పెళ్ళయాక అల్లుడినిచేతిలో పట్టుకుని ఆస్థి పంపకాలు పెట్టించుకోవడం మనదేశంలో.. ముఖ్యంగా మన ఆంధ్రలో అలవాటయిపోయింది. కానీ కార్తీ! నేనా దురుద్దేశంతో నీకు చెప్పడంలేదు. ఇకనైనా నీ కళ్లు తెరవమంటున్నాను. నీ బాధ్యత తెలుసుకోమంటున్నాను. ఇప్పటికే తల నిండా అప్పుల్లో మునిగిపోయున్నాం. ఇంకా ఇంకా మీ నాన్నగారి చేతిలోనే ఆ వ్యాపారం వుంచితే నేనంటున్నానని నువ్వు కోప్పడవద్దు...వుండు నన్ను మాట్లాడనీ... మీరు ముష్టెత్తుకోవాల్సిన రోజులు చాలా దగ్గరలోనే తారసపడ్తాయి!"

"మామగారూ!"

"చెప్పానుగా కార్తీ కోప్పడి ప్రయోజనం లేదు. బాధపడి అంతకంటె ప్రయోజనం లేదు. కార్యసాధన కావాలి. ఇంకా మునిగిపోకముందే నువ్వు కళ్ళు తెరవాలి. అసలు.. అసలు నీ చెల్లెలికి పెళ్ళి చేయాలని లేదా మీ ఇద్దరికీ.. అసలు ఎలా చేయాలనుకుంటున్నారు ?"

ఉలిక్కిపడి వెర్రిగా చూశాడు కార్తీక.

"నిజమే. సుమతి పెళ్ళి ఎలా చేయడం !"

"నేనిలా ఈ రోజు నోరు తెరిచి మాట్లాడుతుంటే..నాకు తెలుసు కార్తీ నీకు నా మీద కాస్త చులకన భావం ఏర్పడుతుండొచ్చు. న్యాయమే. కానీ, నువ్వు వివేకవంతుడివి. ఆలోచించు, నీకూ నీతండ్రికీ మధ్య భేదాభిప్రాయం కల్పించాలని నా ఉద్దేశం కాదు. కానీ నీ తండ్రి కోరిక మీద నువ్వు కన్న నలుగురి సంతానానికి కాస్తయినా చదువులు చెప్పించి ప్రయోజకులను చేయాలంటే ఇంతకంటె మార్గం లేదు. నేను నా కొడుకుల్ని కాదని నా కూతురి బిడ్డలకు సహాయం చేయలేను. అది ధర్మంకూడా కాదు..." ఆగారు సుందరరామయ్య.


కార్తీక మాట్లాడలేదు. అసలతనికి తన మామగార్కి, ఏమి జవాబు చెప్పాలో అర్థం కావడం లేదు.

అల్లుడి మొహాన్ని చూసి నిట్టూర్చాడు సుందరరామయ్య. "కార్తీ! నీ వయస్సిప్పుడెంత?"

"పోనీ నేనే చెప్తాను. ముప్పై అయిదు కూడా వెళ్ళబోతోంది. మీ నాన్నకు అరవై పైమాటే..ఆయన బ్రతకబోయేది మరో యిరవై ఏళ్ళే—సవ్యంగా వుంటే.. నువ్వు బ్రతకాల్సింది మరో యాభై ఏళ్లు. పోనీ నీ విషయంకూడా తీసేస్తాను. నీ బిడ్డల బంగారు భవిష్యత్తంతా ముందే వుంది. కళ్ళు తెరువు నాయనా కార్తీ. నువ్వు సమర్థుడివి, కానీ ఈ అర్థంలేని నీ మంచితనాన్ని మటుకు నేను హర్షించలేకపోతున్నాను."

కార్తీక మెల్లిగా తలెత్తాడు.

"నన్నేం చేయమంటారు?"



జాలిగా చూశాడు సుందరరామయ్య. కానీ ఆయనకు తెలుసు. ఇది జాలిపడాల్సిన సమయం కాదు. ఇప్పటికే అల్లుడి మనసు కష్టపెట్టకూడదని ఆ కుటుంబానికి ఇవ్వాల్సిన సలహా ఇవ్వక చాలా అన్యాయం చేశాడు తను.

"బిజినెస్ అంతా నీచేతుల్లోకి తీసేసుకో. మీనాన్న ఖర్చులకుగాను కొంత యివ్వు. మొదట నీ అప్పులన్నీ తీర్చేసుకో. ఆ తర్వాత నీ చెల్లెలి పెళ్ళి చెయ్యి..."

"మామయ్యా!"

ఆగారాయన.

"ఆయన బాగా బ్రతికిన మనిషి. ఆయన చేతులమీదనే మా అక్కలిద్దరికీ, మా అన్నకీ పెళ్ళి చేశాడు. మా అన్న సరే రెక్కలు రాగానే ఎగిరిపోయాడు. ఇప్పుడు నన్నూ అదే పని చేయమంటారా?"

"లేదు. లేదు కార్తీ. నిన్ను ఎగిరిపొమ్మనడం లేదు. ఆయనకు కావల్సిన సమస్త సౌకర్యాలు జరుపు-అంతేకానీ." తమ ప్రక్కగా పడ్డ నీడను చూసి ఆగారాయన.

"నాన్నా! కాఫీ" కాఫీకప్పు టేబిల్ మీద పెట్టి క్షణం నిల్చుంది కారుణ్య. తలెత్తి చూశాడు సుందరరామయ్య.

"నువ్వు లోపలికెళ్ళమ్మా," తనకూ తన అల్లుడికీ మధ్య జరుగుతున్న అప్రసన్నమైన ఈ సంభాషణ తన కూతురు సైతం వినడం ఆయనకు యిష్టంలేదు.

కూతురు పూర్తిగా లోపలికెళ్ళిపోయిందని నిర్ణయించుకున్నాక అల్లుడివైపు తిరుగుతూ.

"ఏమి చెప్తున్నాను నేను?" అని తనెక్కడ ఆగాడో క్షణం ఆలోచించి మరలా మొదలెట్టాడు.

"కార్తీ! నువ్వు ఒక్కమాటన్నావు. "నా అక్కలకు పెళ్ళిచేశాడు. మా అన్నకు పెళ్ళి చేశాడు." అని, అది ఆయన కర్తవ్యం, పైగా ఆయన తన తాతల ఆస్తి మీద సంపాయించి నీ అక్కలకు కట్నం యిచ్చి పెళ్ళి చేయలేదు. ఆ ఆస్తిని కరిగించి వాళ్ళకు ఘనంగా పెళ్ళి చేశానని పేరు సంపాయించుకున్నాడు. మీ అన్న రెక్కలొచ్చాక ఎగిరిపోయాడన్నావు. ఎందుకు ఎగిరిపోయాడో క్షణమైనా నువ్వు ఆలోచించావా? తనంత ఎదిగిన కొడుకుకు, చదువుకుని సంఘంలో ఒక గౌరవప్రదమైన స్థానం సంపాయించుకున్న కొడుక్కి. నీ తండ్రి ఇవ్వాల్సిన గౌరవం అతని స్నేహితుడి ఎదుట ఇవ్వకపోతే, చదువుకుని ఆర్థిక




స్వాతంత్ర్యం వున్నవాడు కనుక ఎగిరిపోయాడు. కీర్తి కొరకు, గొప్ప కొరకు మనం ఇవ్వాల్సిన అప్పులు తీర్చకుండా వడ్డీలు పెంచుకుంటూ, అప్పడిగిన ప్రతి వెధవకూ అప్పిచ్చి వాళ్ళు ఎగేసినా, తనకు గొప్ప కీర్తి లభించాలనే స్వార్థం అరవై ఏళ్ళ నీ తండ్రికే వుండగా నీ అన్నకు— తన గౌరవం కాపాడుకోవాలనే తపన వుండడంలో అర్థంలేదా. పోనీ ఎగిరిపోనీ.



భాగ్యం కలిగివున్నవాడిదిగాక, దానిని అనుభవించినవాడిదే అవుతుంది.

—ఫ్రాంక్లిన్

* * *

మాటలు ఆకుల్లాంటివి. కానీ అవి ఎక్కువగా గుమిగూడినప్పుడు వాటి అడుగున పండ్ల వంటి వుపయోగకరమైన వస్తువు కనబడడం అరుదు.

———అలెగ్జాండర్ పోప్

* * *

మానవుడ్ని అర్థం చేసుకోవాలంటే అతడు చెప్పిన మాటలు కాదు వినాల్సింది. చెప్పని మాటలు.

—ఖలీల్ జిబ్రాన్

* * *

పెళ్ళి చేసుకున్న మిత్రుడు తానేం చేసినా సరే మొదటిరకం మిత్రుడు కాలేడు. స్త్రీ హృదయం అతని హృదయంతో కలిసిపోయి వుంటుంది.

—రోమారోలా

* * *

సత్సంకల్పాలనేవి డబ్బు తక్కువగావున్న అకౌంటు మీద డ్రా చేసిన చెక్కుల్లాంటివి.

—జొలిస్ రెనార్డ్

సేకరణ :

—ఐ. మహలక్ష్మి, కొరిశపాడు

---

మనకు యదార్థ మిత్రులు కావాలంటే, ఇతరులకు మనం చేయగలిగినంత మేలు చేయాలి. అందుకు శక్తి, ఉదారత, నిస్వార్థ బుద్ధి చాలా అవసరం.

—డేల్ కార్నీ

* * *

తనను గురించే ఎప్పుడూ మాట్లాడే వ్యక్తి తనను గురించి మాత్రమే ఆలోచిస్తాడు.

—డాక్టర్ బట్లర్

సేకరణ :

—షేక్ ఖాజావలి, మాచర్ల

కానీ.... కానీ కార్తీ !"

"మామయ్యా ! నేననేది ...."

"ఆగు కార్తీ ! నన్ను మాట్లాడనీ. నీకు చదువు రాలేదు. నువ్వు ఎగిరిపోలేవు. నీతో పాటు నా కూతురూ ఎగిరిపోలేదు. నీ తండ్రి వ్యాపారం ఆయన బ్రతికుండగా నీకప్పగించడు. ఆయనా సవ్యంగాచేయడు ఆ చిన్న వ్యాపారం మీద ఎన్ని లక్షల అప్పుందో నాకు తెలుసు. ఆయన చనిపోయి నీకా బిజినెస్ చేతికొచ్చేసరికి మీకేం మిగుల్తుందో నాకు బాగా తెలుసు.. అంతవరకు నా కూతురు, దాని బిడ్డలు—నీ తండ్రి స్వార్థానికి బలవుతూ ఏ కోరికా తీరకుండా కనీసం శరీరాన్నిమాత్రం పెంచుకుంటూ పెరగాల్సిందే..నువ్వు చదువులేనివాడివని తెలిసినా, నువ్వు సమర్థుడివనీ, మంచివాడివనీ, నా బిడ్డను నీకిచ్చానుకార్తీ. అంతేకాని నీ మంచితనం, నా బిడ్డ కళ్ళలో నీళ్ళను మిగులుస్తుందనుకుంటే, నా బిడ్డను..నా బిడ్డను.." ఆయన కంఠం రుద్ధమైపోయింది. అతని కళ్ళలో కన్నీళ్ళు కంటిచుట్టూ ముడుతలు. అతను చట్టున అక్కడనుంచి లేచి వెళ్ళిపోయాడు.

కార్తీక మామగారు వెళ్ళినవైపే చూస్తూ వుండిపోయాడు. అతనికీ తెలుసు— తన తండ్రి అసమర్థత, స్వార్థం, కీర్తి కాంక్ష అన్నీ తెలుసు. ఆయన స్వార్థం తాలూకు పరిధిలో తన బిడ్డలు కూడా లేరని కార్తీకకు తెలుసు. ఇప్పటికీ ఈ వయసులో తన స్వంత ఖర్చులుగా నెలనెలా ఐదారు వందలు ఖర్చు పెట్టుకుంటూ నలుగురి బిడ్డల తండ్రైన తనకుచేయి చాపేవరకు- "ఇది నీ ఖర్చులకుంచుకో" అని ఏనాడూ ఓ వంద చేతిలో పెట్టని సంగతీ తెలుసు. తనకూతుళ్ళకు కూడా ఏదైనా పెట్టినా, చేసినా కీర్తి కొరకు చేశాడేగాని, ప్రేమతో కాదని తెలుసు. తన పెద్ద కొడుకు గురించి వున్నవీ, లేనివీ కల్పించి అందరికీ చెప్పి తను ఎలా సానుభూతి సంపాయించుకుంటున్నదీ తెలుసు. కానీ అతనిలో యింకా మిగిలిపోయిన రక్తపాశం.. తల్లీ తండ్రిని కడవరకు గౌరవించాలని, చిన్నప్పటినుంచీ తన రక్తంలో జీర్ణింపచేసుకున్న ఆశయం అతనిని నోరు విప్పనివ్వడం లేదు.

* * *

"ఈ రోజు కూరలో ఉప్పు ఎక్కువైందని మామయ్య నానా గందరగోళం చేశారు. కంచం నామీదకు విసిరేశారు."

వ్యాపారం తనభర్త చేతికి తీసుకున్న యీ నెలరోజుల్లో మామగారు సృష్టిస్తున్న నరకంలో, అకారణ కోపాలతో విసిగి

## పరమార్థం

మనసుకు కళ్ళుంటే
మరో లోకానికి నడవగల కాళ్ళుంటే
ప్రకృతిలో ఎన్నో వింతలు
మరెన్నో కవ్వింతలు,

మంచికి ప్రతీక నవ పులిక
ఎంచి చూడమంటోంది ఎక్కడున్నా
మంచిని
మేలి ముసుగులోని ప్రకృతి కన్య
అంటోంది చూడండి మరొకరి మేలుని

ప్రతుంచి పారెయ్యక ఎంచి చూస్తే
ఉగాది ఆంధ్రులకొక అపూర్వ కానుక
పంచుకొందాం అందరం ఉగాదిపచ్చడి
తలచుకొందాం అందులో అర్థాన్ని.
పరమార్థాన్ని.

—సి. వసుంధరాదేవి


పోయి భర్త సానుభూతికొఱకు ఆ ఒక్క మాట చెప్పుకున్న కారుణ్యకు, భర్త మౌనం చాలా బాధనిపించింది.

"ఈ రోజు ఎవరో కుష్టువాడు బిక్షానికొస్తే ఆయన తరిమివేసినా, వాడు వెళ్ళలేదట. నేనది చూడనే లేదు. 'కుష్టువాడు కదా పాపం' అని ముష్టివేశాను. దాంతో ఎంత గందరగోళమనీ. ఇంటికి వచ్చిన ప్రతివాళ్ళతోనూ చెప్పడమే. "ఈ ఇంట్లో నాకు వీసమెత్తు విలువ లేకుండాపోయిందయ్యా ! ఆఖరికి నేను తరిమివేసిన ముష్టివెధవకున్న విలువ నాకు లేదం"టూ మొదలెట్టి నేను పంతానికి వాడికి ముష్టివేసి ఆఖరికి ముష్టివాడి దగ్గర కూడా ఆయనను హీనపరిచానని ముగించడం."

కిటికీ కమ్మిలు పట్టుకొని దీర్ఘంగా రోడ్డుమీద వచ్చేపోయే జనాన్ని చూస్తున్న కార్తీకలో కొద్దిగాకూడా చలనం లేదు.

"మొన్నటికి మొన్నా అం... మధ్యాహ్నం కాఫీ టంచనుగా మూడు గంటలకే అందలేదని అరుపులు, కేకలు. ఆయనకు కాఫీ పెట్టాలని రెండూ ముప్పొ వుకే, కాసేపట్లా నడుంవాల్చి లేచిచూస్తే పాలు విరిగిపోయున్నాయి. నాలుగిళ్ళ

అన్ని రకముల వంట పనులకు



JOHNSON

కుకింగ్ రేంజి

స్నో విజన్,

ఏలూరురోడ్డు, విజయవాడ–2.

Suvarna



**ఉగాది శుభాకాంక్షలతో 'దేశీ' వెలువరించిన ప్రచురణలు !**

| | | |
|---|---|---|
| వెన్నెల చీకటి | —వాసిరెడ్డి సీతాదేవి | 8—00 |
| అడవి మల్లె | | 12—00 |
| సంధి యుగంలో స్త్రీ | " | 12—00 |
| మగువా మనసూ | —వాసిరెడ్డి కాశీరత్నం | 6—00 |
| రావుడు | —కె. రామలక్ష్మి | 8—00 |
| కేదారగౌళ | —కాశీనాధుని సువర్చలాదేవి | 15—00 |
| గీతాంజలి | —చలం | 6—00 |
| చివరకు మిగిలేది | —బుచ్చిబాబు | 18—00 |
| శిధిలాలయం | —గోపీచంద్ | 5—00 |
| అందని అనురాగం | —యస్. యస్. రావు | 8—00 |
| డాక్టర్ నందిత | —భరత్‌కుమార్ | 12—50 |

ప్రతులకు :

దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ–2.

★

దేశీ బుక్ హౌస్, నారాయణగూడ, హైదరాబాద్–29.



ఉగాది శుభాకాంక్షలతో

ధవళ మెడికల్స్,

29–2–14, జడ్జీ కోర్టు జంక్షన్, ప్రకాశరావుపేట,

విశాఖపట్నం–530 002.

మా వద్ద ప్రఖ్యాతిగాంచిన వివిధ కంపెనీల వారిచే తయారు కాబడిన అన్ని రకముల ఆయుర్వేద, జె అండ్ జె డిషేన్స్, హమ్‌దర్ద్ మరియు ఖార్ఖానా జిందా తిలిస్మాత్ కంపెనీల వారి అన్ని రకముల ఔషధములను నమ్మకముగా సరసమైన ధరలకు ఎల్లప్పుడు లభించును.

ఎల్లప్పుడు వాడండి.

సాఫీ — ముఖముమీద మొటిమలను తొలగించుటకు.

ఊనా — సువాసనగల తలలో పేలు మందు.


తిప్పి ఓ అరకప్పు పాలు తెప్పించేసరికి అరగంట లేటయింది. నేనంత భయంగా తొందరగా ఆయనొక్కడి కోసం అర కప్పు పాలు తెప్పించానే- ఆయన అన్నీ చూస్తూనే వున్నాడే- ఆ మాత్రం అర్థం చేసుకోలేడూ? ఆ అరుపులు కేకలూ- ఇది ఇల్లా, ఎడారా? నలుగురూ యింట్లోకి తొంగి చూడడం. అసహ్యం వేసిపోయిందనుకోండి."

"అబ్బబ్బ కారుణ్యా! కాస్త సర్దుకోలేవూ? అన్నీ నాకు చెప్పాలా? ఆయనకు మాత్రం ఎవరున్నారు?" విసురుగా వెనక్కు తిరిగి ఆ మాటనేసి వెళ్ళి అలసటగా పక్కమీద వాలిపోయాడు కార్తీక.

"అవును. మీరూ మీరూ ఒకటే. పరాయిదాన్ని నేనే" పెదవి అంచుదాకా వచ్చిన మాటలను బలవంతంగా ఆపుకొంది కారుణ్య.

తనలాగే తన భర్త తండ్రి ప్రవర్తనతో విసిగిపోయి వున్నాడు. ఈ నెల రోజులుగా ఒకప్రక్క బిజినెస్‌తో, ఒక ప్రక్క పసిపిల్లలకంటే అన్యాయమైన తన తండ్రి అలకలతో, గొంతెమ్మ కోర్కెలతో శారీరకంగా, మానసికంగా కూడా ఆయన అలసిపోయి వున్నాడు— త్వరగా అప్పులు తీర్చేసి, చెల్లెలి పెళ్ళి చేసి బాధ్యతలు తీర్చుకోవాలనుకుంటున్న కొడుకును, అంతవరకు మామూలు పంచెలు కడ్తున్న తండ్రి టెర్లిన్ పంచెలు కావాలని కోరి, హింస పెట్టి ఆనందిస్తున్నాడు. అది పంతం, కోరిక కాదు. అడిగిన కోరికలన్నీ తీరిస్తే సరి.. లేకపోతే తనను అసభ్యంగా మాట్లాడడనో, గౌరవం ఇవ్వడం లేదనో. సమస్యలను సృష్టించి, యింటికొచ్చిన అతిధులందరికీ చెప్పి తన భర్తను అల్లరిపాలు చేస్తున్నాడు. తను ఆయనను సవ్యంగా, గౌరవంగా అసలు మనిషిగా చూడడంలేదని, తన భర్తతో చెప్పి ఆయనకు తనమీద మనసు విరవాలని చూస్తున్నాడు. ఆయన గొడవలతో షాపులో ఒక్క పనివాడూ నిలవడంలేదు. ఇవన్నీ తనతోపాటు ఆయనకూ తెలుసు. తనకు 'మామయ్య అలా అంటున్నాడే' అనే దొక్కటే బాధ. కాని ఆయనకు- తన తండ్రి యిలాటివాడా? ఇంత కిరాతకుడా! అనేది మరో బాధ. తండ్రితో ఘర్షణ పడలేక, ఆయన సహాలు పాటించలేక మధ్యలో నలిగిపోతున్న అతని దగ్గరకొచ్చి తను సానుభూతి కోరడం ఎంత అన్యాయమో. అతను 'నువ్వు ఆ మాత్రం సర్దుకు

పోకూడదూ' అనడం అంతే సహజం.

అన్నది తన భర్తే. అసలే నలిగిపోతున్న ఆ మంచివాడ్ని 'మీరూ మీరూ ఒకటే' అని నిష్టూరమాడ కూడదని ఆత్మవిమర్శ చేసుకున్న కారుణ్య మెల్లిగా అతన్నిచేరి అతనిలో ఒదిగిపోతూ అంది.

"అలాగే, అలాగే తప్పకుండా సర్దుకుపోతాను. ఇంకెప్పుడూ మీతో అలా అనను. నేను కూడ మిమ్మల్ని బాధపెడ్తే ఎలాగ ?"

"అది కాదు కారుణ్యా.."

"మీరు నాకు సంజాయిషీ యివ్వక్ఖర్లేదు. నేనీమాట నిష్టూరంగా అనడంలేదు. నేను చేసిందీ తప్పే. నేను మీ భార్యను. లేకపోతే క్షమించమని అడిగుండేదాన్ని."

అతను ఆమెను క్షణం ఆరాధనగా చూశాడు. చప్పున ఆమెను ఎవరో దొంగిలించుకు పోతారన్నంత ఆత్రంగా చుట్టేసుకున్నాడు.

* * *

ఒకరోజు ఆ యింట్లో నరకం పరాకాష్ట అందుకున్న రోజు. భార్యతో అన్నాడు కార్తీక.

---

కొత్త దంపతులు కొత్త ఫ్యాన్ కొంటానికి, ఓ కొత్త షాపులో కొచ్చేరు. కొత్త సేల్స్‌మన్ పిచ్చిపట్టినవాడిలా గిర్రుగిర్రున అయిదు నిమిషాలపాటు తిరిగి "కరెంట్ పోయింది అందుకనే ఫ్యాన్ యిలా తిరుగుతుందని చూపించాల్సి వచ్చింది" అని నుదుటిమీదున్న చెమటల్ని తుడుచుకున్నాడు— తన సమయస్ఫూర్తికి తనే మురిసిపోతూ.

"కరెంట్ పోగాట్టే ఫాన్ కొని యిలా మేమెక్కడ తిరగ్గలం!" అని కొత్త దంపతులు జారుకున్నారు.

(హాస్యం వైదేశిం)

— యం. పి. అంబర్

---

"ఇక నా వల్ల కాదు కారుణ్యా: బిజినెస్ మరలా నాన్న కిచ్చేస్తున్నాను. బ్రతికినన్నాళ్ళు బ్రతకబోడు. పోనీ ఈ అశాంతన్నా మనకు తప్పుతుంది."

క్షణం కన్నార్పకుండా భర్త కళ్ళలోకి చూసింది కారుణ్య. అతనిలో ఈ రెండు నెలలుగా చెప్పలేనంతమార్పు వచ్చేసింది. చేతిలో డబ్బు లేకపోయినా ఎప్పుడో ఏమిటో "కారుణ్యా ! నీకు పూలుకూడా స్వంతంగా కొనివ్వలేకపోతున్నాను," అని బాధపడేవాడే, కాని పిల్లలతో తనతో చాలా ఆనందంగా గడిపేవాడు. కానీ యిప్పుడు ఎప్పుడూ ఏదో అశాంతి. ఎవరితోనూ నోరువిప్పి చెప్పుకోలేనంత బాధ ఆ కళ్ళలో తారట్లాడుతోంది. ఒక రకమైన నిరాశ, నిర్లిప్తత అతనిని చుట్టేసి, అతని ఉత్సాహాన్ని హరించేశాయి.

"నేను బిజినెస్ మరలా నాన్న కిచ్చేస్తున్నాను కారుణ్యా" మరలా అన్నాడు కార్తీక.

"ఎందుకని ?"

అతను జవాబు చెప్పలేదు. ఆ సంగతి కారుణ్యకు తెలుసు. అదే కాదు. తన ప్రశ్నకు జవాబు కూడా ఆమెకు తెలుసు.

తమ యింటి ముందున్న రెండు గదులలో తమ కట్‌పీసెస్ బిజినెస్ జరుగుతుంది. ఆ రోజు మంచి వ్యాపారం జరిగే టైంలో ఉన్న పనివాళ్ళిద్దరిని తన సొంత పనులమీద పంపేశారు, మామయ్య. ఇద్దరూ వెళ్ళిపోతే ఎలా? కాస్త పని తగ్గాక

---

ముగింపు లేదు

"పునర్జన్మ జీవికి వరమా? శాపమా? జన్మ ఎత్తిన ప్రతి జీవి వెనుక ఎన్నో జన్మలు మరుగుపడి ఉంటాయి. గత జన్మ అనుబంధం ఈ జన్మలో సజీవంగా ఉంటే, గతస్మృతులు మనశ్శాంతిని మంటగలుపుతుంటే వెనుక జన్మను మరచిపోలేక ఈ జన్మతో సమాధాన పడలేక మానసికంగా దగ్ధమయ్యే జీవుల జీవితాలకు ముగింపు లేదు"


ప్రముఖ రచయిత్రి డా॥ కె. వి. కృష్ణకుమారి గారి సీరియల్ **"ముగింపు లేదు"** మీ మహిళ మాస పత్రికలో ఏప్రిల్ నుండి ప్రతినెల వెలువడుతూ మీకు ఉత్సుకతను కల్గించబోతోంది-చదవండి!



మహిళ

329, నేతాజీ రోడ్, తిరుపతి - 517 501

SLB SHAH




పంపకూడదా? మీకు కావల్సిందంత అవసరమైందే మీ కాదుకదా?" అన్నాడు కార్తీక. దాంతో రెచ్చిపోయా రాయన.

"నువ్వు చెప్పినట్లు వినవలసిన ఖర్మ నాకేమీ పట్టలేదు. ఇది నా వ్యాపారం. నా యిష్ట మొచ్చినట్లు చేసుకుంటాను. నీ చేతి కింద నేను నీళ్ళు తాగుతున్నా ననుకుంటు న్నావేమో! నీ ఆటలేమీ సాగనివ్వను" అని పిచ్చికుక్కలా అరవటంతో వచ్చిన కస్టమర్స్ ముందు ఆ టైంలో, సరదాకి తనతో ఓ అరగంట గడపడానికి వచ్చిన తన స్నేహితుడిముందు చాలా ఫీల య్యాడు కార్తీక. ఆ అరుపులకు కస్టమర్స్ వెళ్ళిపోయారు. కానీ స్నేహితుడు వెళ్ళ లేదు. అతను ఊరుకోలేకపోయాడు.

"మీది తప్పు. కార్తీక మీద అరవడం న్యాయంగా లేదు. అతనికీ అభిమానం వుంటుంది." అనేశాడు పుటుక్కున. దాంతో ఇంకా రెచ్చిపోయాడు నారాయణ రావు.

"ఓయబ్బో! అంత అభిమానమున్న వాడయితే నా బిజినెస్ నేను చావకుండానే నా చేతుల్లోనుంచి తీసుకుని నన్ను అనాధను చేస్తాడా."

"నాన్నా! మీకేం తక్కువ జరిగింది. మీకేం తక్కువ చేశాను, నేను" అని అనకుండా వుండలేకపోయాడు కార్తీక.

అన్నీ కారుణ్యకు వినపడకుండా వుండ డానికి వాళ్ళదేమీ బంగళా కాదు. అదో నాలుగు గదుల చిన్న కొంప.

"అన్నీ జరుపుతున్నావా? ఏవిటీ? తిన డానికింత తిండి, కట్టుకోడానికింత బట్ట ముష్టేస్తావా నాకు. ఏమీ అక్కర్లేదు. నా వ్యాపారం నాకిచ్చేయ్. నా ప్రవర్తన నీకు నచ్చకపోతే నా ఇంట్లోనుంచి వెళ్ళిపో."


మామగారు ఇచ్చిన ఆల్టిమేటమ్ తర్వాత జరిగిన సంభాషణ వినడానికి కారుణ్యకు అవకాశం లేకపోయింది. పిల్లలు స్కూలునుండి వచ్చేశారు. వాళ్ళను ఈ తగవులకు దూరంగా వుంచా లని వెంటనే బాత్‌రూమ్‌లోకి తీసుకుని వెళ్ళిపోయింది. కానీ ఆమెలో ఓ సందేహం మిగిలిపోయింది. "మామ గారికి పిచ్చేమో! లేకపోతే కొడుకులు సమర్థులయితే తండ్రులు సంతోషించాలి. పైగా ఇలా స్వంత కల్పనలు చేసి తన బిడ్డలను దోషులను చేసి తను సానుభూతి సంపాయించుకోవా లనుకోవడం మేనియా కాక సహజత్వమెలా అవుతుంది?


అరగంటవరకూ నిశ్శబ్దంగా ఆలో చించుకుంటున్న కారుణ్య, భర్త దగ్గర కొచ్చి చెప్పింది.

"వద్దు. మీరు యిప్పుడే కాస్త ధైర్యంగా నిలబడాలి. మిమ్మల్ని ఆయన ఏదో అన్నా రని మీరు, నన్నేదో అంటున్నారని నేను మన స్వార్థం, మన శాంతి మనం చూసు కుని ఆయన స్వార్థానికి పచ్చ జెండా చూపితే, అందులో నష్టపోయేది మనం కాదు, మన బిడ్డలు, ఇంకా కన్నెపిల్లగాళ్ళే మిగిలిపోయిన సుమతి. బాగా ఆలోచిం చండి. బిజినెస్ మాత్రం అప్పజెప్ప కండి.."

కార్తీక అవుననలేదు, కాదనలేదు.

* * *






"కార్తీక నెందుకు చంపావ్ ?"

కోర్టు తీర్పుతర్వాత ఇద్దరు పోలీసుల మధ్యగా చేతిలో బేడీలతో వస్తున్న వియ్యంకుడి ఎదురుగావెళ్ళి అడిగారు సుందరరామయ్య. అతని గుండెలు మండి పోతున్నాయి. కానీ శాంతంగానే అడిగాడు. అరిచి అడిగినా, శాంతంగా అడిగినా ఆ ప్రశ్నకు జవాబు అతనికి కావాలి.

"నా బిజినెస్ నాకు మరలా ఇవ్వమంటే ఇవ్వలేదు" గొణిగాడు.

"ఇవ్వలేదనీ.... నువ్వు.... నువ్వూ."

తల వంచుకున్నాడు నారాయణరావు. వాలిపోయిన కళ్ళగుండా రెండు నీటి బిందువులు రాలిపడ్డాయి.

"ఛీ! ఛీ!" తుపుక్కున ఉమ్మేశాడు సుందరరామయ్య. అసలతనికి, నారాయణ రావును మనిషిగా చూడా లనిపించడంలేదు.

"ఇతనికంటె కుక్క నయంకాదూ!"

ఇద్దరి ముఖాలలోని భావాలను గమనిస్తున్న సుందరరామయ్య స్నేహితుడు పరంధామయ్య స్నేహితుని భుజంమీద చేయివేస్తూ అనునయంగా అన్నాడు.

"పోనీలే రామూ ! పశ్చాత్తాప పడ్తున్నాడు."

చివ్వున తలెత్తాడు సుందరరామయ్య.

"పరంధామా!" అరిచానను కున్న అతని కంఠం కీచుపోయింది.

"ఓ. కే. పరంధామా! అతను పశ్చాత్తాపపడ్తున్నాడు. నేనతన్ని క్షమిస్తాను. కానీ.... కానీ చెప్పు పరంధామా. అతను పశ్చాత్తాపపడ్డా, నేను క్షమించినా, కార్తీక తిరిగివస్తాడా ? నా బిడ్డ పసుపు కుంకుమలు పునరుద్ధరింపబడ్తాయా ?"

".... .... .... ...."

"అసలు నాన్నా ఇదా నువ్వు నాకు చేసిన మేలు అని నా కారుణ్య అడిగితే నేనేం జవాబు చెప్పాలయ్యా." అతను స్నేహితుని భుజంమీద వాలి పసిపిల్లాడిలా బావురుమన్నాడు.

* * *

"ఇదీ జరిగింది రంగథామ్. అసలు ఇలాటివి సంభవమంటావా?" తన అల్లుడు చనిపోయి నెల రోజులు గడిచిపోయినా ఇంకా ఆ విభ్రాంతి, విచారం వదలని సుందరరామయ్య తన స్నేహితుడూ, సైకియాట్రిస్టూ అయిన రంగథామ్ దగ్గర కొచ్చి వాపోయాడు.

డాక్టర్ రంగథామ్ చాలాసేపటిదాకా జవాబు చెప్పలేదు. సుందరరామయ్య తన వియ్యంకుడి ప్రవర్తన గురించి పూర్తిగా స్నేహితుడికి చెప్పుకుని-

"ఇలా జరుగుతుందనుకుంటే నా అల్లుడికి వ్యాపారం చేతిలోకి తీసుకోమని సలహా యివ్వకపోదును రంగథామ్ ! మరీ బిడ్డను చంపుకునేంత స్వార్థపరుడనుకోలేదు" అన్నాడు విచారంగా.

పశ్చాత్తాపం కరగ దీసేస్తోందతన్ని.

"ఇది. ఇది స్వార్థంకాదు రామూ. ఇదీ ఒక రకమైన జబ్బు. నువ్వు ముందు ఈ విషయాలన్నీ నాకు చెప్పుండాల్సింది."

"జబ్బా !" విరక్తిగా నవ్వాడు సుందర రామయ్య.

"వాడిదేం జబ్బు ? పొగరు, స్వార్థం, తప్పిస్తే."

"నో-నో- రామూ ! మనందరికీ పైకి అలాగే కన్పిస్తుంది. కానీ లోతుగా ఆలోచిస్తే వాళ్ళెందుకలా విచక్షణ లేకుండా ప్రవర్తిస్తారు ? అందులో వాళ్ళేం లాభం పొందుతారు ? వాళ్ళకోపం ఇతరులనేకాదు వాళ్ళనీ అశాంతిపాలు చేస్తోంది. అయినా దాన్ని వాళ్ళు ఎందుకు కంట్రోల్ చేసుకోలేకపోతున్నారు ? ఆలోచించు రామూ."

"కాదు రంగథామ్ అది వాడి మనస్తత్వం" ఖండించాడు సుందరరామయ్య.

"నిజమే మామూలుకంటె ఎక్కువ కోపం రావడం మనస్తత్వమే. కానీ, అవసరాన్ని మించి ఏదివున్నా అది జబ్బు. అవసరానికి మనిషిని చంపడం మనస్తత్వం. అనవసరంగా మనిషిని చంపడం జబ్బు. అలా చేయడం వాళ్ళకి ఆనందం కాదు."

"ఏమో ఏమో నాకుమాత్రం వాడు ఇందులో పైశాచి కానందాన్ని అనుభవించాడని పిస్తుంది."

"తీసుకో" భార్య తెచ్చిన కాఫీ కప్పు ఒకటి స్నేహితుడి కందించి మరొకటి తను తీసుకున్నాడు రంగథామ్.

"పైశాచికానందం అనుభవించడం కూడా అదీ ఒక పర్వర్టెడ్ నేచర్. ఆ నేచర్ని మార్చడానికి మందులున్నాయి" కాఫీ చప్పరిస్తూ అన్నాడు.

సుందరరామయ్య మాట్లాడలేదు.

"రామూ ! ఇదివరకు రోజుల్లో అయితే బ్రెయిన్లో సెల్ఫ్ ఫంక్షన్స్, వాటికొచ్చే డిప్రెషన్ మనకు తెలీని రోజుల్లో అయితే అందరం యిలాగే ఆలోచించేవాళ్ళం. కానీ యిలాటి ప్రత్యేకమైన మానసిక ధోరణులన్నీ జబ్బులే. ఆ మానసిక ధోరణులన్నీ ఆ జబ్బువల్ల వచ్చే లక్షణాలన్నమాట. వాళ్ళ లింబిక్ సిస్టమ్ బ్యాలన్స్ దెబ్బతింటె అలా జరుగుతుంది వాటికి ట్రీట్మెంట్వుంది. మన శరీరానికి ఎన్ని జబ్బులుంటాయో మన మెదడులో నరాలకీ అన్ని జబ్బులుంటాయి."

"అంటే ఒక రకమైన పిచ్చన్నమాట" కసిగా అన్నాడు సుందరరామయ్య. "లేకపోతే చిన్నప్పుడు అధికారం చెలాయించి నట్టే కొడుకుమీద ఇప్పుడూ చెలాయించాలని లేదని చంపుకుంటాడా?"

"పిచ్చి కాదు రామూ. పిచ్చికి, దీనికి చాలా తేడా వుంది" అని, "ఇంకో సంగతి కూడా. మనం పెరిగిన వాతావరణం, అసలు మనం ఇది జబ్బుగా నమ్మడానికి అవకాశం ఇవ్వడంలేదు. జబ్బేమో అనే అనుమానమొచ్చినా మాలాటి డాక్టర్ల దగ్గరకు తీసుకొస్తే లోకం పిచ్చిమనిషి అంటారని భయపడ్తున్నారు. నారాయణ రావును చిన్నప్పుడే వాళ్ళ తలిదండ్రులు సైకియాట్రిస్ట్‌కి అవకాశముండి చూపించి వుంటే అతనిలా మారేవాడు కాదు. ఈ రోజు నువ్వీ అశాంతి పడాల్సిన అవసర ముండేదీకాదు."

"ఏమంటున్నావు నువ్వు. చిన్నప్పుడు ఏం తెలుస్తుందని డాక్టరుకు చూపాలి?"

నవ్వాడు రంగథామ్.

"తప్పకుండా తెలుస్తుంది రామూ. పసి పిల్లలు అల్లరి క్రింద మనం దానిని తీసేస్తాంగానీ బాగా పరికించి చూస్తే పిల్లలలోనూ ప్రత్యేకమైన బిహేవియర్స్ మనం గమనిస్తాం. మిగతా పిల్లలలా వీడు లేడేం అని వాపోతాం గాని దానికి పరిష్కారముందని ఆలోచించం. చూడు. పిల్లలలో అల్లరి ముచ్చటేకానీ మితి మించిన అల్లరి ఆ వయసుకు వుండాల్సిన విచక్షణా జ్ఞానం లేకపోవడం ఎవర్నీ లెక్క చేయకపోవడం, తన మనసుకు ఎలా తోస్తే అలా ప్రవర్తించేయడం, ఒక్కోసారి అజిటేటెడ్‌గా అదే- ఇల్లూ వాకిలీ అదిరిపోయేట్టుగా గొడవ చేయడం - ఒక్కోసారి ఏమీ తోచడంలేదని తల పట్టు కూర్చోవడం - ఒకచోట స్థిరంగా వుండలేకపోవడం యివన్నీ కూడా ఆ పిల్లల మనస్తత్వాలుకాదు. ఒక రకమైన నరాల జబ్బు. వాటికి ట్రీట్‌మెంటు వుంది. కానీ విచారమేమంటే దానిని ప్రత్యేకంగా తీసుకోవడానికి మనం సిద్ధపడడంలేదు" ఊపిరి పీల్చుకున్నారాయన.

సుందరరామయ్య ఏమీ మాట్లాడలేదు.

"నువ్వు మాటల మధ్యలో అయినా నీ కూతురి సంసారం ఇలా వుందని నాతో అనుంటే బాగుండేది రామూ" అన్నాడు డాక్టర్ రంగథామ్.

తేరుకున్నాడు సుందరరామయ్య.

'నిజమే. నిజమే. రంగథామ్ అన్నదే నిజమయ్యుండాలి. లేకపోతే బిడ్డను చంపుకునేంత స్వార్థం తండ్రిలో వుండదు. రక్తపాశం అలాటిది.'

"రామూ!" కుదిపాడు రంగథామ్.

"నాకు తెలీకుండానే నా కూతురికి నేను చాలా అన్యాయం చేశాను" అని నిట్టూర్చాడు సుందరరామయ్య. అతని కళ్ళల్లో సన్నటి తడి.





చిత్రకళ





స్థాపితం : 1957 ఫోన్ నెం 846 188

మీరు మీ ఇంటి యందుండే తపాలా పాఠములద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును. యావద్భారత దేశము నుండియు విదేశముల నుండియు అనేక మంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పది పైసల స్టాంపులు పంపండి.

**SANTHANU'S CHITRA VIDYALAYAM (J)**
**179, Singanna Chetty St, Chintadripet, MADRAS-2.**